# Eenadu

## బీసీ గురుకుల కళాశాలలకు 240 ఉద్యోగాలు

### మరో 192 పొరుగుసేవల నియామకాలు

**ఈనాడు, హైదరాబాద్:** తెలంగాణలో 16 బీసీ గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా మార్చిన నేపథ్యంలో ప్రభుత్వం వాటికి అదనంగా 240 ఉద్యోగాలను మంజూరు చేసింది. నేరుగా నియామకాల ద్వారా వీటిని భర్తీ చేయనున్నారు. బోధన, బోధనేతర సిబ్బందికి సంబంధించి 240 రెగ్యులర్ పోస్టులతో పాటు పొరుగు సేవల ద్వారా మరో 192 మందిని నియమించుకోవడానికి అనుమతి ఇస్తూ ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్. శివశంకర్ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. రెగ్యులర్ ప్రాతిపదికన 16 మంది ప్రిన్సిపాళ్లు, 176 మంది జూనియర్ లెక్చరర్లు, 16 మంది లైబ్రేరియన్‌లు, 16 మంది ఫిజికల్ డైరెక్టర్లు, 16 మంది సీనియర్ అసిస్టెంట్‌లను నియమించనున్నారు. పొరుగుసేవల ద్వారా 16 మంది జూనియర్ అసిస్టెంట్‌లు, 32 మంది ల్యాబ్ అసిస్టెంట్లు, 32 మంది అటెండర్లు, 16 మంది వంటవారు, 96 మంది పనివాళ్లను నియమించుకోవడానికి ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది.